క్లుప్తంగా

మంత్రి పొంగులేటి ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న మంత్రి పొంగులేటి

ఖమ్మంవన్‌టౌన్: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సతీమణి మాధురిలు మంగళవారం ఉదయం మహబూబాబాద్ జిల్లా కురవిలో కొలువైన శ్రీ వీరభద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు వారు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్ర నాయక్, నాయకుడు భరత్‌చందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడి అదృశ్యం

ఖమ్మంఅర్బన్: నగరంలోని శ్రీనగర్‌కాలనీ రోడ్డు నంబర్–13లో నివాసం ఉంటున్న జె.గోవిందరావు మంగళవారం అదృశ్యమైనట్లు కుటుంబసభ్యులు ఖమ్మం అర్బన్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఉదయం ఇంటి నుంచి వెళ్లిన గోవిందరావు ఎంత సేపటికీ తిరిగి ఇంటికి రాకపోవడంతో అనేక చోట్ల ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. దీంతో మానసిక స్థితి సరిగా లేక తిరిగి రాలేదని ఆయన కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని 11 కేవీ వైరా రోడ్డుఫీడర్ నిర్వహణ పనుల కారణంగా బుధవారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్–2 ఏఈ ఆపరేషన్స్ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సరితక్లినిక్ సెంటర్, ఎన్ఎస్‌టీ రోడ్డు, నెహ్రూనగర్, వైరారోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు. 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో నూతన 12.5 ఎంవీఏ పీటీఆర్ పనుల కారణంగా బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్–3 ఏఈ తావుర్యా తెలిపారు. దీంతో నగరంలోని బైపాస్ రోడ్, కవిరాజ్‌నగర్, విజయ్‌నగర్ కాలనీ, వికలాంగుల కాలనీ, ప్రశాంతినగర్, వేణుగోపాల్ నగర్, జెడ్పీసెంటర్, వీడీఓస్ కాలనీ, బ్యాంక్ కాలనీ, సహకారనగర్, ఆర్టీఓ ఆఫీస్ రోడ్డు, వైరారోడ్డు, ఓల్డ్ కలెక్టరేట్ జమ్మిబండ, సీక్వెల్ రోడ్డు, రమణగుట్ట, శ్రీరాంగిరి, కొత్త బస్టాండ్ ఏరియా, శ్రీకృష్ణనగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. నగరంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సబ్‌స్టేషన్ నుంచి రిక్కాబజార్ 11 కేవీ ఫీడర్ లైన్ మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు జెడ్పీ సెంటర్, రాతి దర్వాజ ప్రాంతం, మోమినాన్ ప్రాంతం, తుమ్మలగడ్డ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్–5 ఏఈ ప్రభాకర్‌రావు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఉత్కంఠ.. ఉత్సాహం

రౌండ్ల వారీగా ఓట్ల వివరాలు..

రౌండ్	కాంగ్రెస్	బీఆర్ఎస్	బీజేపీ
1	6,792	4,221	584
2	4,875	3,006	262
3	7,930	3,926	944
4	8,038	1,904	1,763
5	8,794	2,696	1,670
6	6,284	1,677	1,593
7	5,979	1,701	1,528
8	4,785	1,498	1,706
9	4,292	1,432	1,677
10	5,395	1,577	1,490
11	5,562	1,382	1,822
12	5,744	1,911	2,122
13	6,170	725	2,387
14	6,275	1,152	1,382
15	7,125	1,752	1,731
16	6,690	1,546	2,123
17	6,231	1,974	2,743
18	6,480	1,843	1,815
19	5,869	1,608	1,762
20	6,144	1,358	1,294

ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు 86,570 ఓట్ల మెజార్టీ

- ప్రతీ రౌండ్‌లోనూ కాంగ్రెస్‌దే ఆధిక్యం
- కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డికి 1,25,459 ఓట్లు
- బీఆర్ఎస్ అభ్యర్థి నామకు 38,889 ఓట్లు
- బీజేపీ అభ్యర్థి తాండ్రకు 32,398 ఓట్లు



కౌంటింగ్ కేంద్రంలో ఓట్లు లెక్కిస్తున్న సిబ్బంది

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గాల్లోని ఏడు నియోజకవర్గాల పరిధిలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థికి భారీ ఆధిక్యం లభించింది. ఖమ్మం నియోజకవర్గంలో 3,24,073 ఓట్లు ఉండగా.. గత నెల 13న జరిగిన ఎన్నికల్లో 2,04,078 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 62.97 శాతం ఓటింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీల నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రామసహాయం రఘురాంరెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థిగా నామ నాగేశ్వరరావు, బీజేపీ అభ్యర్థిగా తాండ్ర వినోద్‌రావులు పోటీ చేశారు. మంగళవారం పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి మొత్తం 20 రౌండ్లు ఓట్లు లెక్కించగా.. తొలి రౌండ్ నుంచి ప్రతీ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికే ఆధిక్యంలో ఉన్నారు. ఇక బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులకు ప్రతీ రౌండ్‌లో సమానమైన ఓట్లు రావడం గమనార్హం. 20 రౌండ్లలో కాంగ్రెస్ అభ్యర్థికి 1,25,459 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థికి 38,889 ఓట్లు, బీజేపీ అభ్యర్థికి 32,398 ఓట్లు రాగా, నోటాకు 1,777 మంది ఓటు వేశారు.

పాలేరులోనూ కాంగ్రెస్‌దే పైచేయి..

- బీఆర్ఎస్ అభ్యర్థి కంటే కాంగ్రెస్ అభ్యర్థికి 61,681 ఓట్ల మెజార్టీ
- గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజార్టీని దాటిన పార్లమెంట్ ఫలితం

ఖమ్మంరూరల్: పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి బీఆర్ఎస్‌పై అభ్యర్థి నామ నాగేశ్వరరావుపై ప్రతీ రౌండ్‌లోనూ ఆధిక్యం కనబరిచారు. మొత్తం 21 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరగ్గా.. మొదటి నుంచి చివరి రౌండ్ వరకు నామపై రఘురాంరెడ్డి మెజార్టీ ఓట్లు పొందారు. ఇందులో మొత్తం కాంగ్రెస్‌కు 1,20,069 ఓట్లు రాగా, బీఆర్ఎస్‌కు 58,388 ఓట్లు వచ్చాయి. అదే విధంగా బీజేపీకి 12,648 ఓట్లు పోలయ్యాయి. దీంతో బీఆర్ఎస్ అభ్యర్థిపై కాంగ్రెస్ అభ్యర్థి 61,681 ఓట్లు మెజార్టీ సాధించారు. ఇదిలా ఉండగా గత అసెంబ్లీ ఎన్నిక ఫలితాల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు 1,27,820 ఓట్లు రాగా, బీఆర్ఎస్‌కు 71,170 ఓట్లు వచ్చాయి. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి 56,650 ఓట్లు మెజార్టీ సాధించారు. అయితే బీజేపీ కేవలం 1,815 ఓట్లతో సరిపెట్టుకుంది. కాగా, ఎంపీ ఎన్నికల్లో బీజేపీ అసెంబ్లీ ఎన్నికల కంటే తన బలాన్ని 10,833కు పెంచుకుంది. ఇంకా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాలు అందాల్సి ఉంది.

కౌంటింగ్ కేంద్రం వద్ద కోలాహలం..

ఖమ్మంవన్‌టౌన్: ఖమ్మం రూరల్ మండలంలోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద ఉదయం నుండే సందడి నెలకొంది. మొదటి రౌండ్ నుండే కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి 20 వేలకు పైగా మెజార్టీలో ఉండగా.. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కౌంటింగ్ కేంద్రం వద్ద సందడి చేశారు. ప్రతీ రౌండ్‌లోనూ మెజార్టీ అంతకంతకు పెరుగుతుండడంతో కాంగ్రెస్ నాయకులు విడతల వారీగా కౌంటింగ్ కేంద్రానికి చేరుకుని మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. కాంగ్రెస్ నాయకులు మువ్వా విజయ్‌బాబు, పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, తుళ్లూరు బ్రహ్మయ్య, ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డిలు ఉదయాన్నే కౌంటింగ్ కేంద్రానికి చేరుకుని కౌంటింగ్ సరళిని పరిశీలించారు. రౌండ్ల వారీగా ఫలితాలు కాంగ్రెస్‌కు అత్యధిక మెజార్టీ దిశగా వస్తుండడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నెలకొంది. అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.



సంబరాల్లో పాల్గొన్న 25వ డివిజన్‌వాసులు

కామేపల్లి మండలంలో పోలైన ఓట్ల వివరాలిలా..

కామేపల్లి: కామేపల్లి మండలంలో లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ ఆయా పార్టీల అభ్యర్థులకు పోలైన ఓట్ల వివరాలిలా ఉన్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌కు 17500, బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితకు 6018, బీజేపీ అజ్మీరా సీతారాంనాయక్‌కు 1432 చొప్పున ఓట్లు పోలయ్యాయి. దీంతో కాంగ్రెస్ అభ్యర్థికి మండలం నుంచి 11482 ఓట్ల మెజార్టీ వచ్చింది.

ఫొటోస్టోరీ

పటిష్ట భద్రత నడుమ..

ఖమ్మం రూరల్ మండలంలోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఓట్ల లెక్కింపు కేంద్రంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అడుగడుగునా పోలీసుల పహారా మధ్యలో సిబ్బంది ఓట్ల లెక్కింపును ప్రారంభించారు. ఖమ్మం పార్లమెంట్ స్థానానికి పోటీ చేసిన అభ్యర్థులు రామసహాయంరఘురాంరెడ్డి (కాంగ్రెస్), నామ నాగేశ్వరరావు (బీఆర్ఎస్), తాండ్ర వినోద్‌రావు (బీజేపీ) కౌంటింగ్ హాల్‌కు చేరుకుని, పరిశీలించారు. కలెక్టర్, ఆర్ఓ వీపీ గౌతమ్ పర్యవేక్షించారు. సీపీ సునీల్‌దత్ బందోబస్తును పరిశీలించారు. సాయంత్రం ఐదు గంటల తర్వాత లెక్కింపు కార్యక్రమం ముగిసింది.



ఈవీఎంలను కౌంటింగ్ హాల్‌లోకి తీసుకెళ్తున్న సిబ్బంది



కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్తున్న కలెక్టర్ గౌతమ్‌ను తనిఖీ చేస్తున్న దృశ్యం



కౌంటింగ్ కేంద్రం వద్ద వినోద్‌రావు, రఘురాంరెడ్డి



కౌంటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న అబ్జర్వర్లతో కలెక్టర్



కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లేవారి ఐడీ కార్డులను తనిఖీ చేస్తున్న పోలీసులు

బీజేపీ విజయోత్సవ ర్యాలీ



ర్యాలీ తీస్తున్న బీజేపీ నాయకులు

నేలకొండపల్లి: కేంద్రంలో బీజేపీ అధిక స్థానాలు సాధించడంతో మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యాన పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణా సంచాలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ.. బీజేపీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మలేదని పేర్కొంటూ.. దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కృష్ణారావు, రాధాకృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సంబరాల్లో మంత్రి తుమ్మల..

ఖమ్మంఅర్బన్: ఏపీలో తెలుగు దేశం పార్టీ ఘన విజయం సాధించడంతో జిల్లా టీడీపీ కార్యాలయంలో టీడీపీ శ్రేణులు స్వీట్లు పంచి బాణా సంచాలు కాల్చుతూ సంబరాలు చేశారు. ఈ వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్, పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండబాల కర్ణాకర్‌తో పాటు నాగండ్ల లక్ష్మణ్, చుండూరు రాజేశ్వరి, మంద వెంకటనారాయణ, కూచిపూడి జై, కన్నేటి పృథ్వి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఆర్ఆర్‌కు శుభాకాంక్షల వెల్లువ

కౌంటింగ్ కేంద్రం వద్ద సీపీఎం, సీపీఐ నేతలు..



రఘురాంరెడ్డికి అభినందనలు తెలుపుతున్న సీపీఎం, సీపీఐ నేతలు



ఖమ్మంవన్‌టౌన్: అభినందనలు తెలుపుతున్న రాయల నాగేశ్వరరావు

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంవన్‌టౌన్: సీపీఎం, సీపీఐ మద్దతుతో ఘన విజయం సాధించిన ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి ఆ పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఎన్నికల కౌంటింగ్ అనంతరం ఎన్నిక పత్రం తీసుకొని కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు వచ్చిన రఘురాంరెడ్డిని సీపీఎం రాష్ట్ర నాయకుడు పోతినేని సుదర్శన్, సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంత్‌రావు, సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, పోటు ప్రసాద్, ఆయా పార్టీల నాయకులు వై.విక్రమ్, డి.సురేష్, యర్రా శ్రీనివాస్‌రావులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్, భాగం హేమంత్ రావు మాట్లాడుతూ ఇండియా కూటమిలో భాగంగా ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంకు మద్దతుగా నిలబడి కాంగ్రెస్ గెలుపులో వామపక్ష పార్టీలు కీలక పాత్ర పోషించాయన్నారు. రాబోయే కాలంలో దేశ వ్యాప్తంగా ప్రజలు ఇచ్చిన విజయ స్ఫూర్తితో బీజేపీపై పోరాటాలు చేస్తామని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కూడా రఘురాంరెడ్డికి శుభాకాంక్షలు తెలిపి రఘురాంరెడ్డి గెలుపునకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రఘురాంరెడ్డి విజయంపై హర్షం..



మంత్రి పొంగులేటికి శుభాకంక్షలు తెలుపుతున్న రవికుమార్

ఖమ్మం మామిళ్లగూడెం: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి విజయం సాధించడంపై బీఆర్ అంబేడ్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్ మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు రఘురాంరెడ్డిని క్యాంప్ కార్యాలయంలో కలిసి అభినందనలు తెలియజేశారు.

నేలకొండపల్లిలో స్వీట్లు పంపిణీ..

నేలకొండపల్లి: ఖమ్మం ఎంపీగా విజయం సాధించిన రామసహాయం రఘురాంరెడ్డికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. సీపీఐ మండల నాయకుడు కాశిబోయిన అయోధ్య, మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు కడియాల నరేష్ ఆధ్వర్యాన స్వీట్లు పంపిణీ చేశారు. వారి వెంట బచ్చలకూరి నాగరాజు, గరిడేపల్లి రామారావు, జెర్రిపోతుల అంజిని, పాకనాటి కన్నారెడ్డి, కొమ్మినేని విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు..

తిరుమలాయపాలెం/ఖమ్మంమామిళ్లగూడెం: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి భారీ విజయం సాధించడంతో మండలంలోని బచ్చోడులో రామసహాయం అరవిందరెడ్డి ఆధ్వర్యాన పార్టీ కార్యకర్తలు రంగులు చల్లుకుంటూ కాంగ్రెస్ పార్టీ జెండాలతో నృత్యాలు చేస్తూ సంబరాలు చేశారు. మండలంలోని కొక్కిరేణి, తిరుమలాయపాలెం, పిండిప్రోలు, సుబ్లేడు తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. అదేవిధంగా ఖమ్మంలోని 25వ డివిజన్‌లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోగా.. రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు వడ్డెబోయిన నర్సింహారావు, అధ్యక్ష, కార్యదర్శులు దాసరిపూర్ణ, నాగెశెట్టి రాధాకృష్ణ, గిరి, ఎస్‌కె.ఖాజా, నాగభూషణం, నాయకులు బండారు శ్రీనివాస్, కృష్ణమూర్తి, ఎ.శ్రీనివాసరావు, నరసింహారావు, మంగమ్మ, లతీఫ్‌బీ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



తిరుమలాయపాలెం బచ్చోడులో సంబరాలు

నగరంలో సినిమాలు

తిరుమల	లవ్ మీ
వినోద	గ్యాంగ్ ఆఫ్ గోదావరి
సాయిరాం	హిట్ లిస్ట్
ఆదిత్య	గమ్ గమ్ గణేశా
శ్రీనివాస	బాజే వాయు వేగం

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	40	బచ్చలికూర	4
వంకాయ	20		20
బెండకాయ	20	పాలకూర	3
పచ్చిమిర్చి	100		20
కాకర	66	చుక్కకూర	3
బీర	50		20
దొండ	16	తోటకూర	4
పొట్లకాయ	40		20
చిక్కుడు	110	గోంగూర	4
గోరుచిక్కుడు	56		20
క్యాబేజీ	26	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	24		20
ఆలుగడ్డ	34	కొత్తిమీర	1
చామగడ్డ	46		30
క్యారెట్	60	పుదీన	1
బీన్స్	67		20

–ఖమ్మం వ్యవసాయం

ఎమ్మార్పీకి మించి అమ్మితే చర్యలు



పాతర్లపాడులో రిజిస్టర్లు పరిశీలిస్తున్న ఏడీఏ

తిరుమలాయపాలెం: విత్తనాలు ఎమ్మార్పీకి మించి అమ్మితే కఠిన చర్యలు తప్పవని కూసుమంచి ఏడీఏ విజయ్‌చంద్ర హెచ్చరించారు. మంగళవారం మండలంలోని సుబ్లేడు, దమ్మాయిగూడెం, పిండిప్రోలు, తిరుమలాయపాలెం తదితర గ్రామాల్లోని విత్తన షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తన స్టాక్ రిజిస్టర్లు, ఓ ఫామ్స్, ఇన్వాయిస్ కంపెనీ లైసెన్సులను పరిశీలించారు. విత్తన డీలర్లు రైతులకు తప్పకుండా రశీదులు ఇవ్వాలని, నకిలీ విత్తనాలు అమ్మితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని, విత్తనాలు నాటి కాపు వచ్చే వరకు బిల్లులు, విత్తన ప్యాకెట్లు భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారాంరెడ్డి, ఏఈఓలు బాలకృష్ణ, నవనీత, ఆసియా, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

'భవిష్య' విద్యార్థుల ప్రతిభ..

ఖమ్మం సహకారనగర్: అకాడమీని స్థాపించిన మొదటి సంవత్సరంలోనే తమ విద్యార్థులు నీట్‌లో మంచి ఫలితాలు సాధించారని భవిష్య అకాడమీ డైరెక్టర్ బండి రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించాక ఆయన మాట్లాడారు. తమ అకాడమీలో శిక్షణ తీసుకున్న ప్రతీ ఇద్దరిలో ఒకరు ఉచిత మెడికల్ సీటు సాధించారన్నారు. యశ్వంత్‌రెడ్డి 720మార్కులకు గాను 615మార్కులు సాధించగా, 550కి పైగా మార్కులు నలుగురు, 500కి పైగా ఆరుగురు, 450కిపైగా 15మంది, 400కి పైగా 20మంది విద్యార్థులు మార్కులు సాధించారని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమలత పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు



మాట్లాడుతున్న పుల్లయ్య

నేలకొండపల్లి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు సాగించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు సీ.వై.పుల్లయ్య సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన కే.వీ.ఎల్ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. విప్లవ విద్యార్థి కేవీఎల్ జీవితం నేటి తరానికి ఆదర్శమని, విద్యార్థి, రైతాంగం, అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలేరు డివిజన్ కార్యదర్శి బండెల వెంకయ్య, తిమ్మిడి హనుమంతరావు, చిర్రా భిక్షం, వివిధ పార్టీల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, సన్నాయిల రమేష్, ఈదయ్య, నాగేశ్వరరావు, దామళ్ల రామదాసు, షకీలా, వీరాలాల్, సత్యం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వీర్యా మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి

మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



వీర్యా కుటుంబాన్ని పరామర్శిస్తున్న పువ్వాడ

రఘునాథపాలెం: మండలంలోని శివాయిగూడెంలో వీర్యానాయక్ మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ ఘటనకు కాంగ్రెస్ శ్రేణులే కారణమని ఆయన ఆరోపించారు. రెండు రోజుల క్రితం శివాయిగూడెంలో జరిగిన తోపులాట, దాడిలో మృతి చెందినబీఆర్ఎస్ నాయకుడు తేజావత్ వీర్యానాయక్ కుటుంబాన్ని మంగళవారం పువ్వాడ పరామర్శించి మాట్లాడారు. ప్రత్యక్ష దాడులకు దిగుతూ హత్యా రాజకీయాలకు ఆద్యం పోసే సంస్కృతి మంచిది కాదని హితవు పలికారు. ఆయన వెంట డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, నాయకులు, ప్రజాప్రతినిధులు పగడాల నాగరాజు, వీరూనాయక్, కర్నాటి కృష్ణ, కూరాకుల వలరాజు, జ్యోతిరెడ్డి, పసుమర్తి రాంమోహన్, బచ్చు విజయ్‌కుమార్, చెరుకూరి ప్రదీప్ తదితరులు ఉన్నారు.

నీట్‌లో ఎదుళ్లచెరువు విద్యార్థి ప్రతిభ



కాంపాటి మణిదీప్

తిరుమలాయపాలెం: మండలంలోని ఎదుళ్లచెరువు గ్రామానికి చెందిన కాంపాటి రామకృష్ణ, సంధ్య దంపతుల కుమారుడు కాంపాటి మణిదీప్ మంగళవారం విడుదలైన నీట్ ఫలితాల్లో సత్తాచాటాడు. 650 మార్కులతో ఆలిండియా ఓబీసీ విభాగంలో 13 వేల ర్యాంకు సాధించాడు. అంతే కాక ఇటీవల విడుదలైన ఎంసెట్ ఫలితాల్లోనూ స్టేట్ 423 ర్యాంకు సాధించాడు. మణిదీప్ ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు.